క్లుప్తంగా

ప్రజారంజకంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత

ద్వారకాతిరుమల: ప్రజారంజక పాలన అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను రూపొందించారని రాష్ట్ర హోం మంత్రి, గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత అన్నారు. గోపాలపురంలోని పార్టీ కార్యాలయంలో ఆమె ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జగనన్న అమలు చేసిన పథకాలనే కూటమి కాపీ కొట్టి.. సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో అమ్మ ఒడి పథకాన్ని రూ.15 వేల నుంచి రూ.17 వేలకు, పింఛన్ రూ.3 వేల నుంచి రూ. 3,500కు, రైతు భరోసాను రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారని అన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాలను కొనసాగిస్తూ ఆ పథకాల ద్వారా రెట్టింపు లబ్ధి అందేలా మేనిఫెస్టోను రూపొందించారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా మేనిఫెస్టోను తీర్చిదిద్దినట్టు తెలిపారు. జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మంత్రి వనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

వాక్ విత్ కేవీఆర్‌కు విశేష స్పందన



పట్టణంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రజలతో మమేకమైన కంభం విజయరాజు

చింతలపూడి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు చేపట్టిన వాక్ విత్ కేవీఆర్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆయన ఆదివారం ఉదయం చికెన్, మటన్, చేపల విక్రయదారులను కలిసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. ప్రజల కోరిక మేరకు మటన్ దుకాణంలో మటన్ కొట్టి అలరించారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా విజయరాజు ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుంటూ, మరో పక్క సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని ఎందుకు చేసుకోవాలన్న అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలని అభ్యర్థిస్తున్నారు.

నేడు వైఎస్సార్ సీపీ సమావేశాలు

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ సమావేశాలు సోమవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యుడు మంతెన సోమరాజు తెలిపారు. ఉదయం పది గంటలకు సీతంపేట గ్రామంలో ఏఎంసీ డైరెక్టర్ తోట జయబాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నామని, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రేపల్లెవాడలో అడపా సత్యనారాయణ నివాసం వద్ద మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం వాసవి ఆడిటోరియంలో ఆర్యవైశ్య ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకుడు గురునాథరావు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

జంగారెడ్డిగూడెం రూరల్: తాడువాయి అరుంధతిపేటలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం సీతా సమేత శ్రీరామ, లక్ష్మణ, హనుమ, వినాయక, నాగేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎడ్లపల్లి సోమరాజు, సత్యవతి దంపతులచే ప్రతిష్ఠా పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

పోలీసుల కవాతు



పి.రాజవరంలో సాయుధ దళాలు కవాతు చేస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జీలుగుమిల్లి సీఐ క్రాంతికుమార్, ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది, సాయుధ దళాలతో కలిసి ఆదివారం రాత్రి జీలుగుమిల్లి మండలం పి.రాజవరం, తాటాకులగూడెం, జీలుగుమిల్లిలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా, ఎటువంటి పక్షపాతం లేకుండా వినియోగించుకునేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

- సచివాలయ వ్యవస్థతో తీరిన కష్టాలు
- అందుబాటులోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు

చింతలపూడి: జాతిపిత మహాత్మ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నేడు కళ్లముందు సాకారమైంది. అవినీతి, లంచగొండితనాన్ని పూర్తిగా రూపుమాపి ఎలాంటి వివక్షకు తావు లేకుండా ప్రభుత్వ సేవలు అందాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాలను ప్రవేశపెట్టారు. ముందుచూపుతో ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ నేడు సత్ఫలితాలను అందిస్తోంది. ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట లభిస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ పనుల కోసం కాళ్లరిగేలా తిరిగే శ్రమ తప్పిందని అంటున్నారు. గతంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఏసమస్య వచ్చినా మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. సచివాలయాల ఏర్పాటు తర్వాత ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీరును నియమించడంతో గ్రామ వలంటీర్లు తమ ఇంటి వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకుని నిర్ణీత సమయంలోగా పరిష్కరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయాల్లో సేవలు ఇలా..

ప్రతి గ్రామ సచివాలయంలో ఒక కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీస్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వ్యవసాయ శాఖ అధికారి ,గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయర్ ఇలా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు సేవలు అందిస్తున్నారు. 2019 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటైంది. సుమారు 544 రకాల ప్రభుత్వ సేవలకు ప్రభుత్వం ఆనాడే శ్రీకారం చుట్టింది. రూపాయి లంచం ఇవ్వకుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుతున్నాయి. 2020 జనవరి 26 నుంచి అన్ని సచివాలయాల్లో ప్రజలకు జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, పెన్షన్, ఇంటి స్థలం, ఆదాయ ధ్రువీకరణ, రైతులకు అవసరమైన భూ రికార్డులు, విద్యుత్, మంచినీటి కనెక్షన్లు వంటి తదితర సేవలు అందుబాటులోకి వచ్చాయి. నియోజకవర్గంలో 89 సచివాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.35.6 కోట్లు మంజూరు చేసింది. నియోజకవర్గంలో సచివాలయాల్లో 709 మంది ఉద్యోగులు, 1,330 మంది వలంటీర్లు ప్రజలకు సేవలు అందిస్తున్నారు.



కామవరపుకోట మండలంలోని కేతవరం సచివాలయం



లింగపాలెం మండలంలోని భోగోలు సచివాలయం



జంగారెడ్డిగూడెం మండలంలోని శ్రీనివాసపురం సచివాలయం



కామవరపుకోట మండలంలోని జలపవారిగూడెం సచివాలయం



లింగపాలెం మండలంలోని మఠంగూడెం సచివాలయం



చింతలపూడి మండలంలోని సీతానగరం సచివాలయం

అనేక సేవలు సచివాలయాల ద్వారానే..



సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాల ద్వారా అందే సేవలను పొందాలంటే మండల ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుత ప్రభుత్వంలో అనేక సేవలు సచివాలయాల ద్వారానే అందుతున్నాయి.

బల్లే రాంబాబు, వేగవరం, జంగారెడ్డిగూడెం మండలం

గతంలో కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది



సచివాలయంలో అన్ని రకాల సేవలు అందుతున్నాయి. గతంలో ఏ పని కావాలన్నా మండల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. ప్రస్తుతం ఏపని అయినా సులువుగా అయిపోతోంది. పేద ప్రజల సేవల కోసం సచివాయ వ్యవస్థను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– కె దినేష్ రెడ్డి, పోతునూరు, చింతలపూడి మండలం

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి, కంభం విజయరాజు ప్రచారం

బుట్టాయగూడెం: రాష్ట్రంలో సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని పాకలగూడెం, రౌతుగూడెం, ములగలంపల్లి, స్వర్ణవారిగూడెం, దిబ్బగూడెం, తదితర గ్రామాల్లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు అబద్ధపు వాగ్దానాలతో వస్తున్నారని, నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేయగలిగింది మాత్రమే మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. తప్పని సరిగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేలా కృషి చేస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని అన్నారు. గడచిన ఐదేళ్లలో దేశానికే ఆదర్శమైన పాలన జగనన్న అందించారని, చంద్రబాబు ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనైనా చేశారా అని ప్రశ్నించారు. అధికారం కోసమే ఆచరణ సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజల వద్దకు కూటమి పేరుతో వస్తున్నారని వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

మహిళలతో గ్రేడింగ్ చేస్తూ..

ములగలంపల్లిలో గ్రేడింగ్ చేస్తున్న మహిళల వద్దకు వెళ్లి రాజ్యలక్ష్మి ఓట్లు అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు.



ములగలంపల్లిలో మహిళలతో కలిసి గ్రేడింగ్ చేస్తున్న అభ్యర్థి రాజ్యలక్ష్మి



తిమ్మక్కపాలెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కంభం విజయరాజు

ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, గంటసాల గాంధీ, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీనివాస్, నాయకులు చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, సోమగాని శ్రీను, గంగిరెడ్ల సత్యనారాయణ, కొప్పుల బాలు, వీరంకి వెంకటేశ్వరరావు, కొప్పుల మహేష్, నల్లపు హనుంతు, నూపా జోగారావు, బేతి దుర్గారావు, పంబి సాయి సుదర్శన్, బుట్టాయగూడెం జెడ్పీటీసీ మొడియం రామతులసి, నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ లబ్ధి

లింగపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. మండలంలోని తిమ్మక్కపాలెం, నరసన్నపాలెం గ్రామాల్లో ఆదివారం ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామల్లో విజయరాజుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలన్నారు. కూటమి పేరుతో మూడు పార్టీలు జతకట్టి మీ ముందుకు వస్తున్నాయని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. జగనన్న విడుదల చేసిన 2024 మ్యానిఫెస్టోలో అమలు చేయగలిగిన పథకాలనే పొందుపర్చారని ఆయన అన్నారు. నవరత్న పథకాలు యథాతథంగా కొనసాగుతాయన్నారు. ప్రతి ఓటరు గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనను పోల్చి చూడాలన్నారు. చంద్రబాబు డ్వాక్రా, రైతు రుణమాఫీ వంటి వాటి అమలులో విఫలమై ఇప్పుడు సూపర్ 6 పేరుతో మళ్లీ మోసగించే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టాలన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి వెంకట సూరారెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మండలపు సాయిబాబు, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్‌చైర్మన్ దయాల నవీన్‌బాబు, పార్టీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, రాష్ట్ర లీడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, సొసైటీ ఛైర్మన్‌లు ఉప్పలపాటి వరప్రసాద్, రెడ్డిన శ్రీను, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతారావు, కోకన్వీనర్ రెడ్డి ప్రవీణ్, సర్పంచ్‌లు చల్లగొళ్ల రవిబాబు, తాడేపల్లి శాంతారావు, నాయకులు యలమంచిలి సత్తిబాబు, రావి కొండయ్య, కర్లపూడి ఆనంద్, మేకల రాజు మండలపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

చింతలపూడి: వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల దినేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. చింతలపూడిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిద్ధార్థరెడ్డి పర్యటన వివరాలను తెలియజేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు కైకలూరు పార్టీ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరి శ్రీసీతారామ కన్వెన్షన్ హాల్‌లో జరిగే సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడి నుంచి దెందులూరు చేరుకుని మధ్యాహ్నం 3 గంటలకు గోపన్నపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం 4.30 గంటలకు గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మద్ది అంజనన్నను దర్శించుకుని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నుంచి ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, ఎంపీ అభ్యర్థి కె సునీల్‌కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజులతో కలిసి భారీ ర్యాలీగా జంగారెడ్డిగూడెం గంగానమ్మ గుడి సెంటర్ వద్దకు చేరుకుని ఎన్నికల బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని 4వ వార్డు ఇందిరానగర్ కాలనీలో వరసిద్ధి వినాయక ఆలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ కన్వీనర్ చిప్పాడ వెంకన్న చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. పల్లా వెంకటరమణ, షేక్ ఈసు, అద్దాల శ్రీను, ముప్పిడికోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకూ మేలు

కామవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. ఆదివారం తడికలపూడి గ్రామ పంచాయతీ దేవుడు మాన్యం కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించే విధంగా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఆయన ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు గంగుల కాశీ, ఎంపీటీసీ గంగుల కడియాలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి, స్వాగతం పలుకుతున్నారు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. కామవరపుకోట కొత్తూరులో ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మిడత రమేష్ బాబు, సర్పంచ్ కరిపోతు అనూష భాగ్యరాజ్, ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం

చింతలపూడి: చింతలపూడి మెరకవీధిలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి నవరత్న పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా కంభం విజయరాజును, ఎంపీగా కె సునీల్‌కుమార్ యాదవ్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డా రాంబాబు నాయక్, మండల సచివాలయాల కన్వీనర్ రాంబాబు, పట్టణ సచివాలయాల కన్వీనర్ బి.చెంచమరాజు, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, బొడ్డు వెంకటేశ్వరరావు, వెంపా కష్ణ, రామరాజు నాయక్, ఎస్ దుర్గారావు, కొత్తపల్లి మోహన్, బొల్లం వెంకటలక్ష్మి, గొట్టాపు బాబు, జి సురేష్, వెంపా వెంకటేశ్వరరావు, దోకలాము పాల్గొన్నారు.



తడికలపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ కడిమి రమేష్, పార్టీ శ్రేణులు



చింతలపూడి మెరకవీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



కామవరపుకోట కొత్తూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి, పార్టీ శ్రేణులు

జనం మెచ్చిన జగన్ మేనిఫెస్టో

జంగారెడ్డిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో జనం మెచ్చిన మేనిఫెస్టో అని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్ స్వగృహంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఏలూరు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు చిటికెల అచ్చిరాజు, వామిశెట్టి హరిబాబు, బత్తిన చిన్న, మేడవరపు విద్యాసాగర్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ముప్పిడి అంజి మాట్లాడారు. మేనిఫెస్టో అంటే నోటికి వచ్చింది చెప్పడం కాదని, ప్రజలకు ప్రభుత్వం తరపున ఏమి చేయగలమో చెప్పగలిగేది అని అన్నారు. చంద్రబాబు ప్రజలను మోసం చేయడంలో దిట్ట అన్నారు. 2014లో 600కు పైగా హామీలు ఇచ్చి వాటిని తుంగులో తొక్కిన ఘనుడన్నారు. చంద్రబాబుకు చెప్పడమే గాని చేయడం రాదన్నారు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి వాటిని అమలుచేయడానికి నిరంతరం కృషిచేస్తారన్నారు. చెప్పింది చేసే మనస్తత్వం జగన్‌ది అని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, గెద్దాడ శ్రీనివాస్, చిప్పాడ వెంకన్న, బూరుగుపల్లి విజయ్, ఎల్.వెంకటేశ్వరరావు, మహ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొయ్యలగూడెంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

ప్రత్యేక పంచాయతీల నిర్ణయంపై దళితుల హర్షం

కొయ్యలగూడెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఐదు వందల మంది ఉన్న దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసే అంశం పొందుపరచడం పట్ల దళితులు హర్షం ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం మండల పరిషత్ అధ్యక్షుడు గంజిమాల రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రామారావు మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన చేస్తుండడం సంతోషకరమని అన్నారు. జగన్ ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఆశాజనకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సంఘాల కార్యదర్శి టీఎస్ స్నేహన్, వైఎస్సార్‌సీపీ మండల ప్రచార కార్యదర్శి టి వాసు, ఎస్సీ సెల్ నాయకులు బొనగిరి ఆశీర్వాదం, బయ్యే రామకృష్ణ, బొబ్బర యేసు, కోనాల దివాకర్, బిరుదుగడ్డ ప్రేమ్ కుమార్, పూలపల్లి రవికుమార్, ఉసల బోసు, పులపాకుల దుర్గారావు, ఉసల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా..



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలకు మేలు జరగాలనే సంకల్పంతో 500 కుటుంబాలు కలిగిన దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయటం హర్షణీయం. దళితులందరూ జగన్‌కు అండగా నిలవాలి. రానున్నది వైఎస్సార్‌సీపీ ప్రభంజనమే.

– కడిమి రమేష్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, జెడ్పీటీసీ, తడికలపూడి

ప్రజాదరణ పొందే మేనిఫెస్టో



జగనన్న మేనిఫెస్టో ప్రజాదరణ పొందుతుంది. చేయగలిగే అంశాలు మాత్రమే మేనిఫెస్టోలో పొందుపరచడం జగనన్న విశ్వసనీయతకు నిదర్శనం. సంక్షేమ పథకాల కొనసాగింపుతో పాటు దళిత వాడల ప్రత్యేక పంచాయతీల ఏర్పాటు కారణంగా వారి జీవితాల్లో గణనీయమైన మార్పు సంభవిస్తుంది. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు.

– పంతగాని వెంకన్న, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి